

నేటి నుంచి క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభం

ప్రజాశక్తి - కడప

సి కె నాయుడు ట్రోఫీలో భాగంగా ఈనెల 18 నుంచి కడపలోని వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో ఆంధ్ర, రైల్వేస్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభం కానుంది. నాలుగు రోజుల పాటు జరిగే ఈ మ్యాచ్‌కు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూర్తిచేశారు. మైదానాన్ని క్యూరేటర్ బాలరాజు అందంగా సిద్ధం చేశారు. శనివారం నాటికి జిల్లాకు రెండు జట్లు చేరుకున్నాయి. వారికి వసతిని జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటు చేసింది శనివారం నెట్స్‌లో ముమ్మరంగా సాధన చేశాయి. మ్యాచ్‌కు సంబంధించి ఏర్పాట్లను జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు భరత్ రెడ్డి కార్యదర్శి ఎ. రెడ్డి ప్రసాద్, సభ్యులు పరిశీలించారు. మ్యాచ్ లో ఆంధ్ర జట్టు తప్పక విజయం సాధిస్తుందన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

కడపలో ఎన్నికల వేడి



కడపలో ఎన్నికల వేడి రాజుకుంది. అధికార, ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థులను ప్రకటించకముందే రాజకీయం పతాక స్థాయికి చేరుకుంది. ఇటీవల ప్రతిపక్ష, అధికార వైసిపి అభ్యర్థుల అనుచరులు ఫ్లెక్సీల చించివేతల దగ్గర నుంచి భౌతిక దాడులు, హత్యాయత్నాల పరంపర ఘటనలు హాట్ టాపిక్‌గా మారాయి. టిడిపి అసెంబ్లీ ఇన్‌ఛార్జి ఆర్.మాధవి తనదైన శైలిలో అగ్రెసివ్ రాజకీయం చేయడంతో కేడర్‌లో ఉత్సాహం నెలకొంది. అధికార పక్ష వైసిపి అభ్యర్థి, ప్రత్యర్థి మహిళ భావనతో ఎదురు దాడికి తంటాలు పడుతున్న వైనం ఆసక్తికరంగా మారింది. అధికార వైసిపి అభ్యర్థిగా భావిస్తున్న ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, టిడిపి అభ్యర్థిగా భావిస్తున్న మాధవి మధ్య పదునైన విమర్శల నేపథ్యం చర్చనీయాంశంగా మారింది.

అగ్రెసివ్ రాజకీయంతో టిడిపి దూకుడు

ఫ్లెక్సీల చించివేత.. సోషల్ మీడియాలో ట్వీట్ల జోరు

ఎదురుదాడిలో అధికార వైసిపి తంటాలు

భౌతికదాడులు... ప్రతి దాడులతో వేడెక్కిన రాజకీయం

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

రెండు దఫాలుగా అంజాద్‌బాషా గెలిచి తిరుగులేని రాజకీయ ఆధిపత్యాన్ని నెరిపిన సంగతి తెలిసిందే. గత టిడిపి అభ్య ర్థుల ప్రచారం మొదలుకుని ఎత్తు గడలకు భిన్నంగా ప్రస్తుత టిడిపి కడప ఇన్‌ఛార్జి ఆర్.మాధవి తనదైన అగ్రెసివ్ రాజకీయంతో అధి కార పార్టీని సవాల్ చేస్తుండడం చర్చనీయాంశంగా మారింది. వైసిపి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లను అధి కారికంగా విడుదలకు ముందే ఇటువంటి తరహా రాజకీయం నడవడం పలువురిని ఆకర్షిస్తోంది. టిడిపి అసెంబ్లీ ఇన్‌ఛార్జి హోదాలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తోంది. పదేళ్లలో అధికార పార్టీ అభ్యర్థి చేసిన అభి వృద్ధి పనుల తీరుపై విమర్శల గుప్పిస్తోంది. భూ కబ్జాలను, అక్ర మాలను ఎండ గడుతూ డిప్యూటీ సిఎంపై పదునైన విమర్శలు చేస్తోంది. ఆ విమర్శలకు అధికార పార్టీ సమాధానం చెప్పుకోవల్సిన దుస్థితిలోకి జారుకుంది. టిడిపి విమర్శలకు ప్రతిగా డిప్యూటీ సిఎం శిబిరం నుంచి ప్రతి విమర్శలు, సవాళ్లు షరామామూలుగా మారాయి. విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లు పరిధిని దాటిపోయాయి. విమర్శల పరిణామాల అనంతరం ఫ్లెక్సీల చించివేత వరకు పరిస్థితి చేరుకుంది. వైసిపి కార్పొరేటర్ అనుచరునిపై టిడిపి హత్యాయత్నానికి పాల్ప డిందనే ఆరోపణ ఉలికిపాటుకు గురి చేసింది. హత్యాయత్న ఘటనపై టిడిపి కౌంటర్ అటాక్ చేసినప్పటికీ వర్కవుట్ కాలేదని తెలు స్తోంది. ప్రతిపక్ష టిడిపి, అధికార వైసిపి కేడర్ పోలీసుస్టేషన్ ఎదుట బైటాయించడం, పరస ్పరం విమర్శలు గుప్పించుకోవడంతో రాజకీ యవేడి పతాకస్థాయికి చేరుకుంది. కడప అసెంబ్లీలో ముస్లిము ఓటర్లు 70 వేల వరకు ఉన్నారు. ఇటువంటి ప్రాంతంలో ముస్లిము యువకునిపై హత్యాయత్నం ఘటన తరహా ఫ్యాక్షన్ తరహా రాజకీయాన్ని ముస్లిమ్ సామాజికవర్గం ఎలా స్వీకరిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

టిడిపిని గ్రూపుల బెడద వేధిస్తోంది. అసమ్మతి నాయకులను ఏకతాటిపైకి తీసుకురావడం తలకు మించిన వ్యవహారమనే వాదన వినిపిస్తోంది. సీనియర్ నాయకులైన లక్ష్మీరెడ్డి అనుచరుల్లో కొందరిని చేరదీయడం రెచ్చగొట్టినట్లు అవుతుందనే వాదన వినిపిస్తోంది. కడప అసెంబ్లీలో ముస్లిముల తరువాత బలిజ సామాజికవర్గ ఓటర్లు సుమారు 30 వేల నుంచి 50 వేల మంది ఉన్నారు. ముస్లిమ్ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నాయకులు అమీర్‌బాబు, బలిజ సామాజికవర్గానికి చెందిన మాజీ మంత్రి రామచంద్రయ్యను కలుపుకుంటే గట్టి పోటీ ఇవ్వగలిగే అవకాశం ఉందని చెప్పవచ్చు. అధికార పార్టీ అభ్యర్థిపై అగ్రెసివ్ రాజకీయం నెరిపిన తరహాలో టిడిపిలోని గ్రూపులన్నింటినీ ఏకతాటిపైకి తీసుకు రావాల్సిన అవసరం ఉంది. ఇటువంటి తరహా పరిణామాల పరంగా ఇప్పటివరకు ఒక్క అడుగూ ముందుకు పడకపోవడం గమనార్హం.



కడప టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న వైసిపి నాయకులు (ఫైల్‌ఫోటో)

ఎపి జెఎసి ఉద్యోగుల ర్యాలీ, ధర్నా

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యచరణ సమితి (జెఎసి) పిలుపు మేరకు శనివారం నల్ల బ్యాడ్జిలతో మహావీర్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ, అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి జెఎసి చైర్మన్ బి. శ్రీనివాసులు, జిల్లా పరిషత్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు మల్లేశ్వర్ రెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జెఎసి కన్వీనర్ డి.రవికుమార్ మాట్లా డారు. ప్రభుత్వం నాలుగు సంవత్సరాల నుంచి ఉద్యోగులకు రావాల్సిన అన్ని డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్క రించాలన్నారు. 12వ పిఆర్‌సి అమలు చేయాలన్నారు. బకాయిలు చెల్లించాలని తెలిపారు. అరియర్స్, ఒపిఎస్ అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల అందరిని రెగ్యులర్ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్య మంత్రి చొరవ చూపి పరిష్క రించాలని తెలిపారు. ఈనెల 27న చలో విజయవాడలో ర్యాలీ, ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు కొండయ్య, జె ఏ సి నాయకులు తిమ్మారెడ్డి, నిత్య పూజయ్య, బాలపులయ్య, వాసన్, నరసింరెడ్డి, నిర్మల జ్యోతి, గౌరీ, జ్యోతి, వెంకట్ రెడ్డి, చిన్నయ్య, శైలేశ్వర్ రెడ్డి, పద్మనాభం, కాటమయ్య, నాయకులు శ్రీనివాసులు, నాగార్జున బాలయ్య, , భూషణం, పెన్షనర్ల అసోసియేషన్ రాధ కృష్ణ, కృష్ణ కుమారి, అరుణమ్మ, జానకి, బాదుల్లా పాల్గొన్నారు. **బద్వేలు :** ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలన్నింటినీ తక్షణమే చెల్లించడంతో పాటు, నూతన పిఆర్‌సిని అమలు చేయాలని ఎపి జెఎసి బద్వేలు తాలూకా కన్వీనర్ టి.నరసింహారెడ్డి, చైర్మన్ ఆర్.అమర్‌నాథరెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సి.రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలన్నింటినీ తక్షణం చెల్లించడంతోపాటు, 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఎపి జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణంలో ర్యాలీ నిర్వ హించారు. అనంతరం తహసీల్దార్ కార్యా లయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని చెప్పారు. నెల 27న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎపి ఎన్‌జిఒ తాలూకా ఉపాధ్యక్షులు బి.మల్లికార్జునరావు, బి.వెంగయ్య, ట్రెజరర్ వి.శివరామిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ కె.వెంకటమ్మ, ఎపి పెన్షనర్స్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు డాక్టర్. మీనాక్షిరెడ్డి, సెక్రటరీ కత్తి బ్రహ్మయ్య, ట్రెజరర్ గంగన్న, యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎస్.చెన్నయ్య, వివిధ సం ఘాల నాయకులు పిచ్చయ్య, శ్రీరాములు, సత్యబాబు, రెడ్డమ్మ, నాగేశ్వరి, శివకుమారి, శ్రీనివాసులు పాల్గొన్నారు



కడపలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు, జెఎసి నాయకులు



బద్వేల్: ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు మాదన విజయ్‌కుమార్

జ్ఞానాన్ని అందించేది అక్షరం

కడప అర్బన్ : జ్ఞానాన్ని తరతరాలకు అందించేవి అక్షరాలు అని యోగి వేమన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో సమావేశ మందిరంలో ఇంటాక్ ఆధ్వర్యంలో ఎస్. ఇలియాస్ రెడ్డి సంపాదకత్వంలో డాక్టర్. పాలెం వేణుగోపాల్ రచించిన 'విస్మృత స్వాతంత్ర్యోద్యమ సంగతులు' పుస్తకాన్ని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నల్లపరెడ్డి ఈశ్వర రెడ్డి ఆవిష్కరించారు. ఇంటాక్ కడప చాప్టర్ లయన్ కె. చిన్నప రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ జ్ఞాన విస్మృతికి సమాజాన్ని విజ్ఞానమైన సంపదగా తీర్చిదిద్దడానికి పుస్తకాలు దోహదపడతాయన్నారు. పుస్తకాలను మనం చదవడం, మన పిల్లలను చదివించే అలవాటు ఇంటి నుంచి మొదలవ్వాలన్నారు. ఇంటాక్ చైర్మన్ లయన్ కె చిన్నపరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ అభివృద్ధికి కృషి చేస్తూ సభ్యుల సంఖ్యను పెంచే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పుస్తక సంపాదకులు ఇంటాక్ మాజీ చైర్మన్ ఇలియాస్ రెడ్డి, పుస్తక రచయిత డాక్టర్ పాలెం వేణుగోపాల్, ఇంటాక్ శాశ్వత సభ్యులు రాణి, వైవీయూ జర్నలిజం శాఖ అధ్యాపకులు డాక్టర్ తుమ్మలూరు సురేష్, న్యాయవాది భారవి శాశ్వత సభ్యులు కొండారెడ్డి, రాఘవేంద్ర వర్మ, భాస్కర్ వర్మ, పయ్యావుల వేణుగోపాల్, వై.చిన్నప్పరెడ్డి, కె.సంజీవరెడ్డి, లయన్ జోజి రెడ్డి, కల్లూరు బాల ఎల్లారెడ్డి, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరచారి పాల్గొన్నారు.

పుట్టగొడుగుల పెంపకంలో శిక్షణ

కడప అర్బన్ : అనంతపురం ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల (అటానమస్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు యోగి వేమన విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ శాఖను శనివారం సందర్శించారు. ఆ శాఖ ప్రొఫెసర్ చంద్రమతి శంకర్ ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకం ప్రాథమిక దశ నుంచి మార్కెటింగ్ వరకు ప్రయోగాత్మకంగా శిక్షణతో పాటు అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో గ్రామీణ ప్రాంతాల్లో సైతం పుట్టగొడుగుల పెంపకాన్ని చిన్న తరహా పరిశ్రమగా ప్రారంభించవచ్చని సూచించారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు, పెట్టుబడి, లాభాలు గురించి వివరించారు. వైవీయూ పీజీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి హాజరై జిల్లా దాటి శిక్షణకు వచ్చిన కళాశాల విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. డిగ్రీ కళాశాల బయోటెక్నాలజీ శాఖ లాబ్ అసిస్టెంట్ కుమార్ దిలీప్, బిబిఎ హెచ్‌ఒడి హరీష్, మురళీ, విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్ఐవిపై కళాజాత

కడప అర్బన్ : రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, విజయవాడ వారి ఆదేశానుసారం జిల్లాలో ఎయిడ్స్ నివారణ, నియంత్రణ కడప విభాగం ద్వారా కళాజాత బృందాలతో వీధి నాటకాల ద్వారా ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. నాగరాజు, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టిడి శాఖాధికారి డాక్టర్ ఎస్. రవి బాబు, డిఐఒ డాక్టర్ ఎస్. ఉమా మహేశ్వర్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈనెల 17 నుంచి 29 వరకు జిల్లాలో రెండు కళాజాత బృందాలతో హెచ్ఐవి / ఎయిడ్స్ వ్యాధి, రక్తదానం, సుఖ వ్యాధుల, ఐసిటిసి కౌన్సెలింగ్ కేంద్రాల గురించి క్షయ వ్యాధిపై వీధి నాటకాల ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అధికారులు చెప్పారు.

మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాలి

ప్రజాశక్తి - కడప

మహిళలు లైంగిక వేధింపులకు గురైనప్పుడు పోష్ చట్టం-2013 కింద ఫిర్యాదు చేయవచ్చునని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ఎస్ కవిత పేర్కొన్నారు. మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. 'లైంగిక వేధింపుల నిరోధక చట్టం, 2013 (పోష్ చట్టం 2013), లింగ సున్నితత్వం మొదలగు అంశాలపై సెన్సిటైజేషన్' కార్యక్రమం శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కడప నగరంలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ఎస్. కవిత మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించడానికి అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీ, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాయచోటి నాగేంద్ర, నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుబ్బ నరసయ్య, డిస్ట్రిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కడప, కడప దిశా సబ్ ఇన్స్పెక్టర్, బసిరెడ్డి, బసవతారక లా కళాశాల ప్రొఫెసర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కళాశాల లెక్చరర్లు, వివిధ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్లు, నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఖమ్మం నూతన పీఠాధిపతిగా ఫాదర్ సగిలి ప్రకాష్ నియామకం

ప్రజాశక్తి - కడప అర్బన్



జిల్లా వాసి మోస్ట్ రెవ డాక్టర్ ఫాదర్ సగిలి ప్రకాష్, ఖమ్మం జిల్లా మేత్రాసన పిఠాధిపతులుగా నియమించినట్లు కడప అపోస్తులిక పాలన అధికారి మోస్ట్ రెవ గాలి బాలి బిషప్ వెల్లడించారు. శనివారం బిషప్ హౌస్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోమ్ నగరంలోని ఫ్రాన్సిస్ పోప్, కడప మేత్రాసన గురువు ఫాదర్ సగిలి ప్రకాష్ ను ఖమ్మం జిల్లా మేత్రాసన పీఠాధిపతులుగా నియమించారని తెలిపారు. ఆయన నియామకం పట్ల కడప బిషప్ హౌస్, మరియాపురం, ఆరోగ్యమాత, మాసాపేట, డాన్ బోస్కో చర్చిలల్లో బాణాసంచాలు కాల్చుతూ, మిఠాయిలు పంచుకున్నారు.

'బాబు ష్యూరిటీ' కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని 28 వ డివిజన్‌లో 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం శనివారం నిర్వహించారు. కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్. మాధవిరెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంచారు. కార్యక్రమంలో వికాస్ హరి, రాఘవ, అబుజార్, అల్లావుద్దీన్, అల్లాబక్షాష్, కమల్ బాషా, జిలానీ బాషా, జమీల్, అఫ్జల్, బాషా, జయకుమార్, ఖజపీర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణప్రసాద్

ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - కడప

ప్రతి ఒక్కరికీ ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన అవసరమని శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ స్వర్ణ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు కాంప్లెక్స్‌లో "శాశ్వత లోక్ అదాలత్' ఆధ్వర్యంలో ప్రజా వినియోగిత సేవా రంగాల్లో న్యాయ సేవలపై వివిధ శాఖల జిల్లా అధికారులకు అవగాహన, సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా వినియోగిత సేవలపై ఆయా శాఖలకు వచ్చిన కేసులను వెంటనే పూర్తిచేయాలన్నారు. ఆయా శాఖ వారీగా కేసులపై సమీక్షించారు. ప్రతి ఒక్కరికీ ప్రజా వినియోగిత సేవల చట్టాలపై అవగాహన ఉండాలని చెప్పారు. పర్మినెంట్ లోక్ అదాలత్ అందించే తీర్పు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పుతో సమానమని తెలిపారు. పర్మినెంట్ లోక్ అదాలత్ (పిఎల్ఏ) ద్వారా ఫిర్యాదుదారులు ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా సత్వర న్యాయ పరిష్కారం అందివ్వడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సిద్ధం సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కడప

అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో ఈనెల 18న నిర్వహించబోయే సిద్ధం కార్యక్రమానికి కడప జిల్లా వ్యాప్తంగా లక్షలాదిమందిగా జనం హాజరై జయప్రదం చేయాలని వైసిపి ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్. వినోద్ కుమార్ పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలో జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సిఎంను చేయాలన్నారు.

ప్రజల కోసం పాటుపడే సిపిఎంను ఆదరించండి

- జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రజల మేలు కోసం పాటుపడే సిపిఎంను ఆదరించాలని, ప్రజా ఉద్యమాలకు తోడ్పడాలని, నిజాయితీగా, నిస్వార్ధంగా పనిచేసే సిపిఎం ప్రోత్సహించాలని జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ కోరారు. శనివారం రామకృష్ణ నగర్‌లో ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఒక తాటి మీదకు తేవడానికి ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ హితోతికంగా సేవ చేయడంలో సిపిఎం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నదన్నారు. కరోనా కష్టకాలంలో రాష్ట్రంలో, కడప జిల్లాలో పలుచోట్ల వైద్య శిబిరాలను నడిపిందన్నారు. వేలాదిమంది నిరుపేదలకు ఆహార ధాన్యాలు, భోజనం ప్యాకెట్లు అందజేసిందన్నారు. దళితులు, ఇతర పేదల భూములను కబ్జా చేసే బడా పార్టీల నేతల ఆగడాలను ప్రతిఘటిస్తూ, ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. మహిళలపై అత్యాచారాలను ఎదిరిస్తూ బాధితులకు అండగా నిలుస్తోందన్నారు. సామాన్య ప్రజల కోసం పేదల కోసం అనునిత్యం ఉద్యమించే సిపిఎం వెన్నుదన్నుగా ప్రజలు నిలవాలని, ఆర్థికంగా సహకారం అందించి ప్రోత్సహించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే సిపిఎం నిలబడి పోరాడుతుందని పేర్కొన్నారు. అందుకు మీ ముందుకు వస్తున్నామని, హార్థిక, ఆర్థిక ప్రోత్సాహం సిపిఎం కు ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నగర కమిటీ సభ్యులు డి.ఎం.ఓబులేసు, ఎస్.రాజేంద్రతో కూడిన బృందం, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులు, చెక్ పోస్టుల వద్ద నిరంతర నిఘా, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్‌లోని బోర్డు మీటింగ్ హాలులో ఎన్నికల నోడల్ అధికారులు, పోలీస్, కమర్షియల్ ట్యాక్సెస్, ఎక్సైజ్, మైన్స్, ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖల అధికారులతో 'ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థ' పై జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్బంధ నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. చెక్ పోస్టుల వద్ద నిబంధనలు అతిక్రమించిన వారిపై సంబంధిత చట్టాలను పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేలా అధికారులు అన్ని విధాల సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాలలో చెక్ పోస్ట్‌లను మరింత బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో ఎక్కడా డబ్బు, మద్యం, మాదకద్రవ్యాలు, విలువైన వస్తువుల అక్రమ రవాణా చోటు చేసుకోకుండా చూడాలన్నారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో అక్రమ రవాణా జరగకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని చెక్ పోస్టలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ఎంసిసి, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి, విఎస్‌టి తదితర అన్ని రకాల టీములను యాక్టివేట్ కావాలన్నారు. ఎన్నికలకు ముందస్తుగానే చెక్ పోస్ట్‌లను ఏర్పాటు చేయడం ద్వారా ముందస్తు అక్రమ రవాణాలను అరికట్టవచ్చన్నారు. చెక్ పోస్టులలో సీజ్ చేసిన అంశాల వివరాలను ఏ రోజుకారోజు రిపోర్టు అందించాలన్నారు ఎక్కడా డబ్బు, మద్యం, డ్రగ్స్, ఇతర సంఘ వ్యతిరేక వస్తు సామగ్రి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్‌డిఒలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, ఎస్‌డిసి చంద్ర మోహన్, డిప్యూటీ కలెక్టర్లు కౌసర్ బాను, ప్రత్యుష, ఇఆర్‌ఒలు, ఎన్నికల పోలీసు నోడల్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

కడప అర్బన్ : కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్-ఎస్ విభాగం ఆధ్వర్యంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్విహిస్తున్న సందర్భంగా విద్యార్థులు కొప్పర్తి గ్రామం ఆశా నిలయంలో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన స్టెప్ అధికారి పి. సుబ్బారాయుడు ఆశా నిలయంలోని చెవిటి, మూగ పిల్లలకు స్వీట్స్, అన్నదానం చేశారు. ఈ సేవా కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు 50 మంది హాజరయ్యారు. వాలంటీర్లను కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. కె. చంద్రఓబుల్ రెడ్డి (నాని), ప్రిన్సిపల్ డాక్టర్. వి.ఎస్.ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్ అభినందిస్తూ ముున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించారు. సమాజ సేవకు ముందుండాలని హితవు పలికారు. అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేసారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జె. సురేష్ బాబు పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న విద్యుత్ ఎస్ఇ రమణ

వృద్ధాశ్రమానికి నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - కడప

జిల్లా విద్యుత్ శాఖ ఉన్నతాధికారి ఎస్. రమణ కడప ఆజాద్ నగర్‌లోని బృంద స్ఫూర్తి ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి కడప విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం తరపున రూ. 30 వేలు విలువ చేసే నెలసరి నిత్యావసరాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ఒత్తిడిలో విధులు నిర్వహిస్తున్న తమకు సహాయక కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. వృద్ధాశ్రమానికి సాయం చేయడం ఆనందంగా ఉన్నప్పటికీ వృద్ధాశ్రమాలు లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో తల్లిదండ్రులను తమ వద్ద ఉంచుకుని సేవ చేయాలని తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని విద్యుత్ సేవా సంఘం వారికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సామాజిక సేవా సంఘం ప్రెసిడెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, జనరల్ సెక్రెటరీ చలపతి, ఫయాజ్ బేగ్, రఘు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కృష్ణదేవ, శివ భాస్కర్ పాల్గొన్నారు.

పొలికేక

ప్రజాదృష్టి

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసన పెలుబికింది. ప్రధాని స్థాయిలో రాతపూర్వకంగా ఇచ్చిన హామీని పక్కనబెట్టి మూడు రైతు వ్యతిరేక నల్లచట్టాలను అమలు చేయడానికి సిద్ధపడడం, అమలు కమిటీ వేయడం, రైతు సంఘాల ప్రతినిధులకు, మేధావులకు, వ్యవసాయరంగ నిపుణులకు సంబంధించిన వారెవరికీ స్థానం లేకుండా చేయడంలోని మరమ్మమేటో తెలియడం లేదు. రైతు వ్యతిరేక చట్టాల అమలును నిరసిస్తూ దేశరాజధాని ఢిల్లీలో రైతులు చేపట్టిన ధర్నాకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్‌కు వామపక్షాల ఆధ్వర్యంలోని రైతు సంఘాలు, కార్మికులు, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. శుక్రవారం కడప, అన్నమయ్య జిల్లాల్లోని 66 మండలాల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించిన గ్రామీణ బంద్ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను రైతు సంఘాల నాయకులు తూర్పారపట్టడంలో సఫలీకృతమయ్యారని చెప్పవచ్చు. రైతాంగ నల్లచట్టాల గురించి రైతు సంఘాల నాయకులు, మేధావులు మాట్లాడుతున్నారే తప్పా క్షేత్రస్థాయిలోని అసలైన రైతులకు రైతు వ్యతిరేక చట్టాలు, ఎంఎస్‌పి ధరల అమలు వంటి మాటలు చేరలేదని తెలుస్తోంది. తాజా గ్రామీణ బంద్ నేపథ్యంలో ఇటువంటి రైతాంగ నల్ల చట్టాలు, అందులోని నిబంధనలు రైతుల చెవికి సోకినట్లు తెలుస్తోంది. ఫలితంగా రైతుల్లో చైతన్యం వెల్లివిరిసే అవకాశం ఉంది. ఇంతటితో ఆగకుండా మరింత ఉధృతంగా రైతుల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఏర్పడింది. కేంద్రంలోని బిజెపి సర్కారు రైతు వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను రైతులు అర్థం చేసుకునే అవకాశం ఉంది. లేనిపక్షంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాల రైతులకు పరిమితమయ్యే ప్రమాదం పొంచి ఉంది. ఉత్తరాధి రాష్ట్రాల రైతులకు రైతు వ్యతిరేక చట్టాల దుష్ఫలితాల ప్రభావాల గురించి తెలిస్తే రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉంది. రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీల ఎంపీలు రైతు వ్యతిరేక చట్టాలకు పార్లమెంటులో రహస్యంగా ఓట్ల వేయడం ద్వారా మద్దతు తెలిపి, ప్రస్తుతం జెండాల మాటున దాక్కున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రైతులు వీధుల్లోకి వస్తే అధికార, ప్రతిపక్ష పార్టీలు ముసుగు తొలగిపోనుంది. లేనిపక్షంలో కేంద్రంలోని బిజెపి సర్కారుతో రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు అంటకాగుతూ రైతులకు తీరనిద్రోహం చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలోని రైతుల్లో ఏకీభావం కొరవడిన ఫలితంగా ప్రధాన రాజకీయ పార్టీలు పబ్బం గుడుపుకుంటున్నాయి. రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టడం సరే, రైతాంగ నల్ల చట్టాల గురించి పెదవి విప్పకపోగా మద్దతు తెలపడం బరితెగింపును గుర్తుకు తెస్తోంది. దేశంలోని రైతులను కార్పొరేట్లకు బలి పశువుల తరహాలో బలి చేయడానికి వెనుకాడకపోవడం దౌర్భాగ్యమనే చెప్పాలి. ఇటువంటి రాజకీయ పార్టీలకు రైతులు బుద్ధి చెప్పాలి. ఇటువంటి పార్టీలను గుర్తించి వాటికి సహాయ నిరాకరణ చేయాలి. ఎంపీలను నిలదీయాలి, వాటిని రద్దు చేసే వరకు నిలదీతలు కొనసాగాలి. అప్పుడు దేశీయ రైతులు బతుకులు బాగు పడతాయని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

నాగార్జున మోడల్ స్కూల్‌లో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని నాగార్జు మోడల్ స్కూల్‌లో రినేజాన్స్-2024 పేరుతో శనివారం స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థల చైర్మన్ ఎం.శివ శంక ర్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీదేవి జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రార్థనాగీతంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రీ ప్రైమరీ స్కూల్ కిండర్‌గార్డెన్ పూర్తి చేసిన చిన్నారులకు కాన్వోకేషన్ పట్టా లను ప్రదానం చేశారు. ఈ సంద ర్భంగా చైర్మన్ శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారులు ఒత్తిడికి లోనుకాకుండా ఆడుతూ, పాడుతూ ఉత్సాహంగా విద్యను నేర్చుకునేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. చిన్నారులను లీనం చేయడం వల్ల క్లిష్టమైన విషయాలను కూడా సుల భంగా నేర్చుకుంటారని చెప్పారు. విద్యా ర్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి శాయ శక్తుల ప్రయత్ని స్తున్నామని పేర్కొన్నారు. డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ పిల్లలు ప్రతి విషయంలోనూ చురుగ్గా ఉన్నారని, వారి అభిరుచి, ఆనందం, ఉత్సాహం మేరకు సౌకర్యాలను సమకూర్చడంలో ఏ మాత్రం వెనుకడుగు వేయకుండా అభివృద్ధే పరమావధిగా కృషి చేస్తున్నామని తెలిపారు. వివిధ పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అంది ంచారు. అనంతరం చిన్నారుల ప్రదర్శి ంచిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటి కలు, జోక్స్ ఆహుతులను అలరి ంచాయి. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



స్నాతకోత్సవంలో చిన్నారులు, నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

తాగునీటి పైప్‌లైన్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి వార్తకు స్పందన


పైప్‌లైన్‌కు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక పులివెందుల-రాయచోటి బైపాస్ రోడ్డులో ఉన్న తాగునీటి పైప్‌లైన్‌కు పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. ఇటీవల ప్రజాశక్తి దినపత్రికలో 'పైపు లీకేజీ-వృథాగా పోతున్న తాగునీరు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన పంచాయతీ అధికారులు శనివారం సిబ్బందితో లీకేజీ పైపులైనుకు మరమ్మతులు చేపట్టారు. జెసిబితో గుంత తవ్వి మరమ్మతులు చేపట్టారు. వృథాగా పోతున్న నీటిని ఆరికట్టారు. ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఐటిడిపి ప్రతినిధులకు 'పుట్టా' సన్మానం

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ చేపడుతున్న కార్యక్ర మాలు, వైసిపి కార్య కర్తలు చేస్తున్న అరాచ కాలు, జగన్ ప్రభుత్వం అవలం భిస్తున్న వ్యతిరేక విధానాలను సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్న ప్రతిని ధులను ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సన్మా నించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అభినందనలు తెలిపినట్లు సుధాకర్ యాదవ్ శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన క్యాంపు కార్యాలయంలో ఐ టిడిపి ప్రతినిధులను శాలువాతో ఘనంగా సన్మానించారు. బిసి సెల్ ప్రధాన కార్యదర్శి తుట్టె రాముయాదవ్‌కు మొదటి స్థానం, వనిపెంటకు అరవేటి ఓబులేసు రెండవ స్థానం, యల్లుగాళ్ల బాలాజీకి మూడవ స్థానం, పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి నెట్లపల్లి శివరాం యాదవ్‌కు నాలుగవ స్థానం, సాయికృష్ణ స్వామికి ఐదవ స్థానం, యూనిట్ ఇన్‌ఛార్జి చాగంరెడ్డి సుబ్బారెడ్డికి ఆరవ స్థానంలో వచ్చిందని ఆయన వివరించారు.


ఐటిడిపి ప్రతినిధులను సన్మానిస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్

టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డికి ఘనసన్మానం

ప్రజాశక్తి - ఖాజీపేట

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కడపకు చెందిన రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డిని శనివారం ఆయన నివాసంలో పలువురు టిడిపి నాయకులు పూలమాలతో ఘనంగా సన్మానించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు ఆర్.శ్రీనివాసరెడ్డిని జిల్లా అధ్యక్షులుగా నియమించడం సంతోషకరమని బిసి సెల్ ప్రధాన కార్యదర్శి తుట్టే రాము యాదవ్ పేర్కొన్నారు. అలాగే టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మల్లెల లింగారెడ్డి నియమితులు కావడం హర్షణీయమన్నారు. రానున్న ఎన్నికల్లో జిల్లాలో అత్యధిక స్థానాలు టిడిపి దక్కించుకుంటుందన్నారు.

నవాబుపేట టిడిపికి కంచుకోట కావాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మైలవరం మండలంలోని నవాబుపేట గ్రామం టిడిపికి కంచుకోట కావాలని తెలుగుదేశం పార్టీ నియోజవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాల భూపేష్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నవాబుపేట గ్రామానికి చెందిన మైసూరారెడ్డిని పార్టీలో చేరారు. అనంతరం భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక నాయకులను కలుపుకొని ముందుకు పోవాలన్నారు. అనంతరం భూపేష్‌రెడ్డిని మైసూరారెడ్డి సన్మానించారు.

ఖాతాలను స్తంభింపజేయడం దిగజారుడు తనమే

- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, యవజన కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం బిజెపి దిగజారుడుతనానికి నిదర్శనమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుతో ఎన్నికల బాండ్ల నిషేధం అమల్లోకి వచ్చిన క్షణం నుండి అక్రమ మార్గంలో వేల కోట్ల రూపాయల ఎన్నికల ఫండింగ్ పొందిన బిజెపికి భయం పట్టుకుందన్నారు. ప్రతి పక్షాలను వేధించి పైశాచిక ఆనందాన్ని అనుభవిస్తూ గెలుపుపై బిజెపి పగటి కలలు కంటోందన్నారు. రహస్య మూలల నుండి క్విబ్ ప్రోక్రో ద్వారా వేల కోట్ల రూపాయలు ఎన్నికల ఫండింగ్ పొందిన హీనమైన చరిత్ర బిజెపికి సొంతమైతే పారదర్శకత, జవాబుదారీతనం కోసం సమాచార హక్కు చట్టాన్ని అమల్లోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. అధికార పైత్యంలో కాంగ్రెస్ పార్టీని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నించడం శోచనీయమన్నారు. కాంగ్రెసు పార్టీ సత్యమేజయతే అనే సూత్రాన్ని పాటిస్తుందన్నారు. బిజెపి ఉడుత ఊపులకు భయపడేది కాదన్నారు. కాంగ్రెసు పార్టీ అధికారం కోసం అడ్డదారులు పాటించదని తెలిపారు. విలువలకు కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం తప్పదని ఆయన తెలిపారు.

గండి అంజన్నను దర్శించుకున్న ఇఇ గంగయ్య

ప్రజాశక్తి - చక్రాయపేట

దేవాదాయ ధర్మాదాయ డిఇగా పనిచేస్తున్న కాకర్ల గంగయ్య ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా ప్రమోషన్ పొందారు. ఈ సందర్భంగా శనివారం ఆయన గండిలోని ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవాలపాటి ముకుందరెడ్డి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, ఇఎ నిఖిల్ పాల్గొన్నారు.


గండి అంజన్న సన్నిధిలో ఇఇ గంగయ్య

మార్కెట్లో కల్తీ నూనె..


ఆయిల్ కింది భాగంలో పేరుకుపోయి ఉన్న కల్తీ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

మన వంటకాల్లో ఎక్కువగా ఉపయోగించేది నూనె. కొన్ని రోజులుగా వంట నూనె ధరలు విపరీతంగా పెరిగిపోగా.. ప్రస్తుతం ధరలు దిగి వచ్చాయి. లీటర్ వంటనూనె ప్యాకెట్ దాదాపు రూ.120 నుంచి రూ.150లోపే ఉంది. ధర ఎంత ఉన్నా.. కొనడం మాత్రం తప్పనిసరి. ఎందుకంటే నూనె లేనిదే వంటలు చేయలేం. ఒక వైపు ధరలు మండిపోతుంటే.. మరో వైపు కల్తీ నూనెలు మార్కెట్లోకి ఇబ్బడిముబ్బడిగా వచ్చి చేరుతున్నాయి. నకిలీ వంట నూనెలు అమ్ముతూ ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు మోసగాళ్లు. అవసరాలను ఆసరా చేసుకుని కొందరు మోసగాళ్లు కల్తీ నూనెలు తయారు చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం ఆహార పదార్థాల్లో కల్తీ అనేది ప్రధాన సమస్యగా మారింది. కల్తీకి ఎంత చెక్ పెట్టినా.. ఏదో విధంగా మార్కెట్లోకి వస్తూనే ఉంది. ఆహార పదార్థాలు కల్తీ వల్ల మనకు తెలియకుండానే పలు రోగాలు దరి చేరుతున్నాయి. ఇలాంటి కల్తీ నూనె వల్ల ఎన్నో రోగాలు చుట్టుముట్టి ఆస్పత్రుల చుట్టు తిరగాల్సిన పరిస్థితి వస్తోంది. ఇటీవల ఓ కంపెనీకి చెందిన ఆయిల్ టిన్ కొనుగోలు చేసి, ఓ సందర్భంగా సగం ఆయిల్ ఉపగించారు. అనంతరం మూడు రోజుల గ్యాప్ తర్వాత ఆయిల్ వంటకు ఉపయోగించే క్రమంలో వేడి చేస్తుంటే ఇల్లంతా ఎముకలు కుళ్లిన వాసన రావడంతో ఒక్కసారిగా ఇంట్లో వాళ్లంతా అవాక్కయ్యారు. వెంటనే పట్టణంలోని కొనుగోలు చేసిన షాప్ వద్దకు ఆ ఆయిల్ టిన్ తెచ్చి ఇలా దుర్వాసన వస్తుంది అని చెబితే.. మాకు సంబంధం లేదు.. డీలర్‌ను అడగండి అని డీలర్ నెంబర్ ఇచ్చారు. ఆ తర్వాత డీలర్ కూడా తమకు సంబంధం లేదని చేతులు ఎత్తేశారు. జమ్మలమడుగు పట్టణంలో కల్తీ నూనెలు అధికంగా ఉన్నాయి. ఫుడ్ అండ్ విజిలెన్ క్వాలిటీ అధికారులు షాప్‌లపై దాడులు చేసి కల్తీ వ్యాపారుల నుంచి ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

టిన్ అడుగుభాగాన కొవ్వు వంటి పదార్థం




ఓ కంపెనీ ఆయిల్ టిన్ కొనుగోలు చేశాం. వంటకు ఉపయోగిస్తూ ఆయిల్ వేడి చేస్తుంటే ఎముకలు కుళ్లిన వాసన వస్తుంది. టిన్ లోపల ఏమైనా ఉందా అని చూస్తే ఆయిల్ అడుగు భాగాన కరిగిన కొవ్వులా ఉంది. పాదరసంలా కింద ఉంది. దీనిపై ప్రశ్నిస్తే షాపు యజమాని, డీలర్ ఒకరిమీద ఒకరు పెట్టుకుంటున్నారు. జమ్మలమడుగు ప్రజలు మేలుకోవాలి. అధికారులు చొరవ తీసుకొని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

- గురుశంకర్, వినియోగదారుడు, రాజీవ్ నగర్ కాలనీ, జమ్మలమడుగు

పాలకుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ర్యాలీ, ముట్టడి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పట్టణ ప్రజలకు ఇబ్బందిగా మారిన రోడ్లు, డ్రయినేజీ, అస్తవ్యస్తంగా ఉన్న కాలువల్లోని పూడిక తీత, చెత్త నిర్వహణ, రోగాలను వ్యాపింప చేస్తున్న దోమల సమస్యలపై పాలకుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా టిడిపి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ జివి ప్రవీణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రూ.500 కోట్ల ప్రత్యేక నిధులు తేస్తానని 2019 ఎన్నికల ముందు ప్రజలకు వాగ్దానం చేశావు.. ఎప్పుడు తెచ్చావు.. ఎక్కడ ఖర్చు పెట్టావో చెప్పాలని ఎమ్మెల్యే రాచ మల్లును ప్రశ్నించారు. పారిశుధ్యం అధ్వానంగా తయారైందన్నారు. ప్రొద్దుటూరులో ఎక్కడ చూసినా గుంతలతో రోడ్లు దర్శనమిస్తున్నాయన్నారు. గవర్నమెంట్ హాస్పిటల్ ముందు కొత్తగా వేసిన రోడ్డు మూడు నెలలు కాక ముందు పెచ్చులు లేసిపోతోందన్నారు. 2019 ఎన్నికల ముందు ఎమ్మెల్యే దోమలు లేని ప్రొద్దుటూరును చేస్తానని అన్నారని గుర్తు చేశారు. వైసిపి ప్రభుత్వంలో చెత్త పన్ను వసూలు చేస్తున్నారని, కాలువలు, రోడ్లపై చెత్త పేరుకు పోయిందన్నారు. వీటిపై అసలు దృష్టి పెట్టలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో మున్సిపాలిటీలో అవినీతి పెరిగిపోయిందన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు జెబివుల్లా, మహిళా అధ్యక్షురాలు నారాయణమ్మ, రాజుపాలెం మండల అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, మాజీ కౌన్సిలర్ తాటి శ్రీనివాస్ యాదవ్, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.


మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ప్రవీణ్, నాయకులు


రికార్డును పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ విజయభాస్కర్

సచివాలయంలో అధికారుల తనిఖీ

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని అన్నవరం గ్రామ సచివాలయంలోని రికార్డులను శనివారం జమ్మలమడుగు డిఎల్‌పిఒ విజయభాస్కర్ తనిఖీ చేశారు. గ్రామ సర్పంచ్ పీరయ్య గ్రామ పంచా యతీ నిధులు దుర్వినియోగం జరిగినట్లు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు స్పందించిన డిఎల్‌పిఒ రికార్డుల పరిశీలన చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి సంబంధించిన నిధులు, ఇంటి పన్ను, కుళాయి పన్నులకు సంబంధించి రికార్డులు పరిశీలిం చామన్నారు. పూర్తిగా రికార్డులను పరిశీలించిన తర్వాత పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామపంచాయతీ రికార్డులను పంచాయతీ కార్యదర్శులు సరిగా నిర్వహించాలని ఆయన సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజల నుంచి వచ్చే వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మహబూబ్ బీ, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, సర్పంచ్ పీరయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయన తిలకించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ శివశంకర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ప్రధా నోపాధ్యాయులు శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైసిపి యువజన జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుమంత్ యాదవ్

ప్రజాశక్తి - ముద్దనూరు



ముద్దనూరు పట్టణానికి చెందిన చింతాటి సుమంత్ యాదవ్ వైసిపి యువజన జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆ మేరకు పార్టీ అధిష్టానం నుండి ఉత్తర్వులు అందినట్లు సుమంత్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి ఆవిర్భావం నుంచి ఎనలేని సేవలు అందించినట్లు చెప్పారు. తన సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, పార్టీ అధిష్టానం యువజన జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిందన్నారు. సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి విజయానికి పాటుపడతానన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు సహాయ సహకారాలతో తనకు ఈ పదవి లభించిందన్నారు. వీరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్‌జిఒల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ముద్దనూరు

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఉమ్మడి సమస్యలు పరిష్క రించాలని ఎపి ఎన్‌జిఒలు, పెన్షనర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఎపి ఎన్‌జిఒ, జెఎసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన డిఎ, పిఆర్‌సి బకాయిలు, మధ్యంతర భృతి 30 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిది

ప్రజాశక్తి - ఖాజీపేట

రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ప్రజలందరూ టిడిపికే పట్టం కట్టాలని మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక అగ్రహారంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి మినీ మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మండలశాఖ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, సీనియర్ నాయకులు సందుల నాగశివారెడ్డి, భూమయపల్లె సర్పంచ్ కొంగాని వెంకటసుబ్బయ్య యాదవ్, రామసుబ్బయ్య, రాష్ట్ర ముస్లిం మైనారిటీ నాయకులు ఫరూక్ అహ్మద్, బొంగు శీను, సరిటాల వీరయ్య, పిచ్చి నాయుడు, మిరపకాయలు సుబ్బిరెడ్డి, హబీబ్, త్రిపురవరం హరినాథ్‌రెడ్డి, ఖాజీపేట ఎంపిటిసి చంద్రభాస్కర్‌రెడ్డి, పత్తూరు ఉపసర్పంచ్ ముత్తూరు రమణ, తుట్టే రాము యాదవ్, దాసరి శ్రీనివాసులు యాదవ్ పాల్గొన్నారు.

సైన్స్ ఫలితాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

చాపాడులోని గాయత్రి పాఠశాల ఆవరణలో శనివారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఇఒ వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ ఫలాలను అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి అంశం కూడా సైన్స్‌తో ముడిపడి ఉంటుం దన్నారు. సైన్స్ ప్రయోగాలను అవగాహన చేసుకోవడం వల్ల ఉన్నత స్థితికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగాలను


సైన్స్ ప్రయోగాలను పరిశీలిస్తున్న ఎంఇఒ


మాట్లాడుతున్న జూనియర్ సివిల్ కోర్టు జడ్జి భార్గవి

అగౌరవపరిస్తే ఫిర్యాదు చేయండి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగుల పట్ల అగౌరవపరిచేలా సహ ఉద్యోగులు వ్యవహరిస్తే చట్టం ప్రకారం శిక్షకు గురవుతారని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి భార్గవి తెలిపారు. శనివారం నాగులకట్టలోని ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహంలోని వంట గది, బాత్ రూమ్‌లను ఆమె పరిశీలించారు. సబ్ జైలును సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అనంతరం కోర్టులో మహిళ పోలీస్ కానిస్టేబుల్స్, మున్సిపల్ ఆఫీసులో పనిచేసే మహిళా ఉద్యోగులకు పోష్ చట్టం-2013 గురించి అవగాహన కల్పించారు. వివిధ రకాల కార్యాలయాల్లో పనిచేసే మహిళా ఉద్యోగుల పట్ల సహచర ఉద్యోగులు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. అసభ్య పదజాలం వాడడం, ఎగతాళి చేయడం నేరమన్నారు. సహచర ఉద్యోగస్తుల నుంచి ఎవరైనా ఇబ్బందికి గురవుతూంటే నేరుగా కోర్టుకుగానీ లేదా టోల్ ఫ్రీ నెంబర్‌కుగాని ఫోన్ చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

భవిత కేంద్రానికి చేయూత

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక భవిత కేంద్రంలో విద్యాభ్యాసం చేస్తున్న విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు ప్రభుత్వం చేయూతనిస్తున్నట్లు ఎంపిడిఒ సంపతి దివిజా పేర్కొన్నారు. శనివారం స్థానిక భవిత కేంద్రంలోని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన ఉపకరణాలను ఎంపిడిఒ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిత విభిన్నప్రతిభావంతుల విద్యావనరుల కేంద్రంలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా వీల్‌ఛైర్స్ ఉచితంగా పంపిణీ చేసినట్లు చెప్పారు. బేబి, షబీరా, అదానమ్, గంగాధర్, జ్యోతి చిన్నారులకు వీల్‌ఛైర్స్ అడిగిన వెంటనే మంజూరు చేయడం సంతోషకరంగా ఉందని చెప్పారు. భవిత కేంద్ర సిబ్బంది చక్కగా అన్ని కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న జ్యోతి అనే విభిన్నప్రతిభావంతురాలికి ఎంఇఇ జాఫర్ సాదిక్ రూ.1000 నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 స్టాలిన్ ఐజాక్, ఐఇఆర్టీలు యశోద, సుజాత, ఫిజియోథెరపీ డాక్టర్ ఆనంద్, మెయిన్ స్కూల్ హెచ్‌ఎం రాజేశ్వరమ్మ, ఉపాధ్యాయురాలు సుకన్య, ఎంఐఎస్ అబ్దుల్ ఖాదర్, చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


వీల్‌ఛైర్స్ పంపిణీ చేసిన ఎంపిడిఒ సంపతి దివిజా

70 మంది యువకులు రక్తదానం


రక్తదానం చేస్తున్న ఎస్ఐ రామకృష్ణ

ప్రజాశక్తి - పెద్దముడియం

మండల కేంద్రంలో శనివారం కైరాన్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక యువకులు 70 మంది రక్తదానం చేశారు. కైరాన్ టెక్నాలజీస్ అధినేత వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో రక్తం అందుబాటులో లేక నిండు జీవితాలు గాలిలో కలిసి పోతున్నాయని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఎన్నో ప్రాణాలు నిల బెట్టవచ్చని తెలిపారు. రక్తదానం పట్ల యువత సామాజిక స్పృహ కలిగి ఉం డాలని సూచించారు. 70 మంది యువ కులు స్వచ్ఛందంగా రక్తదానం చేయ డాన్ని ఎస్ఐ రామకృష్ణ, కైరాన్ టెక్నాలజీస్ అధినేత వెంకటేశ్వరరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి స్థానిక ఏపీజీబీ మేనేజరు పురుషోత్తంరెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ శివశంకర్‌రెడ్డి, ఎస్ఐ రామకృష్ణ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.

వైసిపి కోసం కృషి చేస్తా

పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీగా పోరెడ్డి జస్వంత్‌రెడ్డి



ప్రజాశక్తి - పులివెందుల రూరల్

వైసిపి కోసం అహర్నిశలు కృషి చేస్తానని పార్టీ జిల్లా జాయింట్ సెక్రటరి పోరెడ్డి జస్వంత్‌రెడ్డి తెలిపారు. తనను ఆ పదవిలో నియమించిన సందర్భంగా జస్వంత్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి అత్యధిక మెజార్టీ గెలుస్తుందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం, చెప్పిన ప్రతి హామీ నెరవేరుస్తూ, ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. మళ్లీ జగనన్నకే రాష్ట్ర ప్రజలు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కడప జిల్లాలో ప్రజలకు ఏ సమస్య ఉన్నా ఎంపీ అవినాష్‌రెడ్డి పరిష్కరిస్తూ వస్తు న్నారన్నారు. ప్రజా దర్బారు నిర్వహిస్తూ సమస్యలు తెలుసు కుంటున్నారని తెలిపారు.

సేవా రత్న పురస్కారాలు ప్రదానం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలోని వాలంటీర్లకు సేవారత్న, సేవామిత్ర పురస్కారాలను శనివారం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రదానం చేశారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వాలంటీరు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లుటలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పని చేస్తు న్నారని కొనియాడారు. నగర పం చాయితీ పరిధిలో మొత్తం 181 మంది వాలంటీర్లు ఉండగా 177 మందిని మాత్రమే ఎంపిక చేశారు. వెంకటలక్షుమ్మ, లత, శశికళ, వరలక్ష్మిదేవి, రాధకు సేవా రత్న అవార్డుకు ఎంపిక చేసి, మిగిలిన 172 మంది వాలంటీర్లను సేవామిత్రకు ఎంపిక చేశారు. సేవా వజ్ర పురస్కారానికి ఎవరినీ ఎంపిక చేయకపోవడం విశేషం. వాలంటీర్లందరికి ప్రశంసాపత్రం అందించి శాలువాలతో సత్క రించారు. మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ రామకృష్ణయ్య, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సేవా రత్న పురస్కార గ్రహీతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, కౌన్సిలర్లు

IN THE COURT OF THE IV ADDL JUNIOR CIVIL JUDGE : KADAPA
O.S.No. 83/2022

V.Siva Prasad ...Plaintiff

Vs

G.Sreenivasa Rao ...Defendant

SUMMONS TO DEFENDANT

పై దావాలోని వాదికి ప్రామిసరీ నోట్ రిత్యా నీవు చెల్లించవలసిన అమౌంట్ మరియు వడ్డీ కలిసి మొత్తం నీ నుండి రాబట్టుకొనుటకై పై కోర్టులో పై దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో నీ హాజరు నిమిత్తమై వాయిదా 21/3/2024న ఉన్నది. కావున నీవు 21/3/2024న ఉ॥10.30 గం॥లకు పై కోర్టులో స్వయముగా గాని లేదా వకీలు ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనియడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// By Order of Court//
M. SAI NIRANJAN BABU
M. SAI VAMSI KRISHNA
Advocates,
KADAPA.

IN THE COURT OF THE Prl. JUNIOR CIVIL JUDGE : KADAPA
I.A.No. 121/2020
O.S.No. 616/17

The Kadapa Dist, N.G.O.'s Co-Op House Building Society Ltd., Kadapa Reptd by Its President. ...Petitioner/Plaintiff

Vs

M.Brahmananda Reddy and Others,
D5. Narasapuram Narayana, S/o Subbaramaiah, D.No.6/432-1, Sankarapuram, Chinnachowk, Kadapa City & A.P.
D6. Siddamsetti Subramanyam, S/o Subbarayudu, D.No.7/74, Chammumiyapeta, Kadapa City & Dist.
...Respondents/Proposed R5&6 and D5&D6.

NOTICE TO PROPOSED RESPONDENTS NO: 5 and 6/D-5&6

వాది సొసైటీ వారు ప్లాటు నెం.4360 పైన జరిగిన రిజిష్టరు డాక్యుమెంటు నెం.9230/2007ను రద్దు పరచవలసినదిగా వేసిన పై కేసులో తదుపరి గుర్తించిన రిజిష్టరు అమ్మకపు దస్తావేజులు 1. 351/2010, 2. 3119/2012లను కూడా రద్దు పరచవలసినదిగా కోరిన I.A.No. 159/20 వతేదీ 06.03.23న అనుమతించి ఉన్నారు. సదరు రెండు డాక్యుమెంట్లు ద్వారా కొనుగోలు చేసిన మిమ్ములను పై కేసుతో ప్రతివాదులుగా చేర్చవలసినదిగా కోరిన I.A.No.121/20ను మీరు 5వ మరియు 6వ ప్రతివాదులు హాజరు అగుటకు గాను వాయిదా తేదీ 29.02.2024న ఉన్నది. సదరు తేదీన పై కోర్టులో మీరు ఖుద్దున కాని, వకీలు ద్వారా కాని ఉ॥ 10.30గం॥లకు హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకోవలసినది, లేనంతట మీ పరోక్షమున తీర్మాణించబడునని తెలియజేయడమైనది.

ఎన్.రవీంద్రనాథ రెడ్డి
వాదిపరం న్యాయవాది,
కడప.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కడప
I.P.No. 2/2024

బి.వెంకటరమణ, తండ్రి వెంకటేసు, హిందూ, వయసు సుమారు 49 సం॥లు, డోర్‌నెం.38/2777, రామక్రిష్ణనగర్, కడప. ...పిటీషనర్

Vs

1. ఆదిమూలం రవి, తండ్రి, తెలియదు, హిందూ, వయసు సుమారు 55 సం॥లు, డోర్‌నెం.247, రోడ్డు నెం.4, పుట్లంపల్లె, కడప.
2. పిల్లి సురేష్, తండ్రి నాగయ్య, వయసు సుమారు 35 సం॥లు, హిందూ, బెస్తకాలనీ, బుడ్డాయపల్లిరోడ్డు, చెన్నూరు.
3. వరసుబ్రమణ్యం తండ్రి తెలియదు, హిందూ, వయసు సుమారు 55 సం॥లు, వేములగ్రామం, మరియు మండలం, కడప జిల్లా.
4. డి.పెద్దస్వామి, తండ్రి తెలియదు, హిందూ, వయసు సుమారు 50సం॥లు, సాయిబాబా గుడిదగ్గర, రామక్రిష్ణనగర్, కడప.
5. కంప అలివేలు భర్త తెలియదు, హిందూ, వయసు సుమారు 55 సం॥లు, డోర్‌నెం.38/2776, చిన్నచౌకు, కడప.
6. నాదెండ్ల బాబాసాహెబ్, తండ్రి తెలియదు, హిందూ, వయసు సుమారు 50 సం॥లు, డోర్‌నెం.56/145, శాస్త్రినగర్, రోడ్డు నెం:5, కడప.
7. తాట నరసింహులు తండ్రి తెలియదు, హిందూ, వయసు సుమారు 47 సం॥లు, శ్రీమారుతిట్రేడర్సు, మునిరావువీధి, చెన్నూరు బస్టాండు, కడప.
8. గుడిహరి తండ్రి తెలియదు, హిందూ, వయసు సుమారు 35 సం॥లు, డోర్‌నెం.128, అక్కాయపల్లి, కడప.

...రెస్పాండెంట్స్

నోటీసు

పై నెంబరు కేసును పిటీషనరును ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుచూ పిటీషను దాఖలు చేసినందున ఇందు విషయమై ఆక్షేపణలు ఉన్న ఎడల 19.2.2024వ తేదీన పగలు గం.10.30 ని॥లకు పై కోర్టులో ఖుద్దున గానీ, వకీలు వారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మాణము చేయుదురని తెలియజేయడమైనది.

//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//
ఎమ్.నాగిరెడ్డి
పిటీషనరు తరపు న్యాయవాది

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE::KADAPA
Creditor I.P.NO. 66 /2023

1) Lomada Madan Mohan Reddy, S/o. L. Ramasubba Reddy, Hindu, aged 43 years, Hindu, Business, residing at plot No.102, H.No.3/4, Kukatpalli, Hyderabad, Telangana (state).
2) Chinthakunta Bhaskar Reddy S/o. not known, aged 43 years Hindu, Kapu, Cultivation, residing at V.Rajupalem village, Chapadu Mandal, YSR-KADAPA (District).
3) Beeram Venkata Reddy, S/o.B.Somi Reddy, aged 70 years, Hindu, Cultivation, residing at D.No.1-390-3B-1, Rajeev Park road, Kadapa town & city, YSR-Kadapa (Dt).
4) Kuncham Munindra Reddy, S/o. Jayarami Reddy, aged about 57 years, Hindu, Business, residing at Putlampalli villager, Kamalapuram (M), YSR-Kadapa (District).
5) Bijivemula Sravan, W/o. Kuldeep kumar Reddy, aged 33 years, Hindu, house-wife, residing at D.No.2/94-2, Maruthinagar, Kadapa YSR (District).
...Petitioners

Vs

1) Lomada Kishore Kumar Reddy, S/o L.Subba Reddy, aged 42 years, Hindu, residing at D.No.39/81-1,Om shanthinagar, Kadapa town & city, YSR-Kadapa (town & City)
2) Gangineni Sreenu, S/o. G. Krishnaiah, aged about 45 years, Hindu, working as a Software Engineer, presently working at Bangalore, Karnataka state, residing at D.No.37/208-4-4, Kondaya palli, H/o. ChinnaChowk, Kadapa (town & city).
3) M. NAGESWARA RAO, S/O. Ranga swamy, aged about 49 years, Hindu, business, residing at D.No.38/208-1,Sreeram nagar, Chinna Chowk, Kadapa (town & city).
...Respondents

NOTICE

Whereas the petitioners filed the above Insolvency petition before the Hon'ble Additional Senior Civil Judge, Kadapa and the same is posted for your appearance on 29-02-2024, they are hereby directed to appear before the Hon'ble Court at 10-30 a.m. in person or through your counsel otherwise the petition may be decided in your absence.

//By Order of the Court//
B.VIJAYA KUMAR, B.A., B.L.,
Advocate & Notary,
#1-422-1-1C, Maruthi Nagar,
KADAPA (Town & City).